తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం....
హైదరాబాద్
శనివారం
11 అక్టోబర్ 2025
సంపుటి 53
సంచిక 3
పేజీలు 9
వెల రూ. 5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# అక్టోబర్ 14న తెలంగాణ బంద్..



తరంగాలు న్యూస్ / డెస్క్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. తమకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ, రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 14వ తేదీన తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ కారణంగా ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు బంద్ అయ్యే అవకాశం ఉండడంతో విద్యార్థులకు మరో సెలవు లభించే సూచనలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన బీసీ సంఘాల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆర్ కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల ప్రకటన విడుదలయ్యాక ఎన్నికల ప్రక్రియను ఆపరాదన్న సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు వాయిదా వేయడం దురదృష్టకరం. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా పరిగణి-స్తున్నామని ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలుగుతోంది. బీసీల ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి దెబ్బతీశారు. మా నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారని ఆర్ కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. హైకోర్టు ఇచ్చిన స్టేపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లు కల్పించలేని పక్షంలో రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఈ పోరాటాన్ని మండల్ కమిషన్ ఉద్యమం త-రహాలో ఉధృతం చేస్తామని ప్రకటించారు. బీసీల్లో చైతన్యం వచ్చిందని, ఊరూరా నిరసనలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేపడతామని తెలిపారు. అన్ని సంఘాల ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ తరహాలో అక్టోబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా బంద్ జరుగుతుందని వెల్లడించారు. ఈ తెలంగాణ బంద్‌కు మద్దతు తెలపాలని ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఇతర ప్రజా ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాస్తారోకోలతో దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుందని, బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రేపటి నుంచే ఆందోళనలు ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు. అక్టోబర్ 14న జరగబోయే ఈ బంద్ తెలంగాణలో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

## హైదరాబాద్ లో రూ.1 కోటి విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్న పోలీసులు

మల్కాజ్‌గిరి ఎస్ఓటీ, కీసర పోలీసుల సంయుక్త ఆపరేషన్

7 కిలోల ఓపీఎం, 2 కిలోల పాపిస్ట్రా డ్రగ్స్ స్వాధీనం

డ్రగ్స్ కేసుకు సంబంధించి ఒకరి అరెస్టు, మరో నిందితుడి కోసం గాలింపు



02

## హైదరాబాద్ డెవలప్ మెంట్ కు ప్రతి ఏటా 10 వేల కోట్లు



తరంగాలు న్యూస్ / డెస్క్ : హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన తెలంగాణ 15వ NAREDCO ప్రాపర్టీ షోను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి సంవత్సరం పట్టణ అభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్ లో రూ. 10,000 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సీవరేజ్ ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం రూ. 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ వేలంలో ఎకరం రూ. 177 కోట్లు పలికిందంటే హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అర్థం చేసుకోవాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రతి ఏడాది బడ్జెట్ లో రూ. 10 వేల కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇతర ఏ నగరంలో లేని విధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలోనే జరుగుతోందని స్పష్టం చేశారు. సీవరేజ్ ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం రూ. 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. అలాగే పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు కల్పించామని తెలిపారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే నడుస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో బూజుపట్టిన లడ్డూ..

- స్పందించిన మంత్రి కొండా సురేఖ

బూజు పట్టిన లడ్డూల ఘటనపై భక్తుల ఆగ్రహం

ఘటనపై పూర్తి వివరాలు అందించాలని కొండా సురేఖ ఆదేశం

ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్లు ఈవో వెల్లడి



02

## ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్



- ఫిన్‌టెక్ స్టార్టప్ ల నిధుల సేకరణలో భారత్‌కు మూడో స్థానం
- ఈ ఏడాది తొలి 9 నెలల్లో 1.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- తొలి దశ స్టార్టప్‌లకు పెరిగిన నిధులు.. తర్వాతి దశలో తగ్గుదల
- ఫిన్‌టెక్ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచిన బెంగళూరు
- కొత్తగా రెండు యూనికార్న్‌ల ఆవిర్భావం.. 23 టేకోవర్లు నమోదు

02

## ఒకవైపు సొంత పార్టీ మరోవైపు బంధువు

- క్లారిటీ ఇచ్చిన తలసాని

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించిన తలసాని
- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో బంధుత్వంపై కీలక వ్యాఖ్యలు
- తాను బీఆర్ఎస్ పార్టీని వీడలేదని, పార్టీలోనే కొనసాగుతున్నానని స్పష్టం

తరంగాలు న్యూస్ / డెస్క్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో తనపై వస్తున్న ఊహాగానాలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫుల్‌స్టాప్ పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో బంధుత్వం ఉన్నప్పటికీ, తన పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని ఆయన ..

02



## నన్ను తొక్కితే.. నేను ఎక్కుతా

- కాంగ్రెస్ నాయకత్వంపై అంజన్ కుమార్ ఫైర్

- జూబ్లీహిల్స్ టికెట్‌పై కాంగ్రెస్‌లో ముదిరిన వివాదం
- తీవ్ర అసంతృప్తితో వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్
- అంజన్‌ను బుజ్జగించేందుకు రంగంలోకి దిగిన మంత్రులు
- సీఎం రేవంత్‌ను ఉద్దేశించి పరోక్ష విమర్శలు
- కార్యకర్తలతో చర్చించాకే తదుపరి నిర్ణయమని వెల్లడి



తరంగాలు న్యూస్ / డెస్క్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీలో తీవ్ర కలకలం రేపింది. టికెట్ కేటాయింపు వ్యవహారంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర అసంతృప్తితో భగ్గుమన్నారు. ఆయన అలకబూనడంతో పార్టీ నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌తో పాటు రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ పార్టీ నాయకుల ఎదుట తన ఆవేదనను, ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. 40 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న తనను కనీసం సంప్రదించకుండా అభ్యర్థిని ఎలా ఖరారు చేస్తారని నిలదీశారు. ఇది తనను ఘోరంగా అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మాత్రమే స్థానిక, స్థానికేతర అంశం ఎందుకు తెరపైకి వచ్చిందని ప్రశ్నించారు. గతంలో కామారెడ్డి, మల్కాజ్‌గిరిలో పోటీ చేసినప్పుడు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా చురకలు అంటించారు. కష్టకాలంలో కూడా పార్టీని అంటిపెట్టుకుని పనిచేశానని, అయినా తనకు తగిన గౌరవం దక్కలేదని అంజన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. "వాళ్లు మమ్మల్ని తొక్కుకుంటూ పోతే, మేం ఎక్కుకుంటూ పోతాం" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనకు టికెట్ రాకుండా అడ్డుపడింది ఎవరో త్వరలోనే బయటపెడతానని అన్నారు. కనీసం నియోజకవర్గ కమిటీలో కూడా తనకు స్థానం కల్పించలేదని వాపోయారు. తన మద్దతుదారులు, కార్యకర్తలతో సమావేశమైన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకొని వెంటనే ఎన్నికలు జరిపించాలి - ఈటల రాజేందర్

- బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తామన్న ఈటల
- తమిళనాడులో రిజర్వేషన్లను అధ్యయనం చేసి రావాలని చెప్పానన్న ఈటల
- ప్రజలను గోల్‌మాల్ చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఈటల

తరంగాలు న్యూస్ / డెస్క్: తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు రావడం బీజేపీ ఆకాంక్ష అని, పార్టీ ఎల్లప్పుడూ బీసీల వెంటే ఉంటుందని ఆ పార్టీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడికి రమ్మన్నా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. తమిళనాడులో ఈ రిజర్వేషన్లు విజయవంతమయ్యాయని, అక్కడ అధ్యయనం చేయాలని గతంలో తాను చాలాసార్లు సూచించానని గుర్తు చేశారు.

02



## బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

- రూ.750 కోట్ల భూమి కబ్జా యత్నం భగ్నం
- 5 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసిన పార్థసారథి అనే వ్యక్తి
- స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసిన హైడ్రా

తరంగాలు న్యూస్ / డెస్క్: హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన బంజారాహిల్స్‌లో భారీ ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. సుమారు రూ.750 కోట్ల విలువైన 5 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పత్రాలతో స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే, బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో సర్వే నంబర్ 403లో ఐదెకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 1.20 ఎకరాల స్థలాన్ని జలమండలికి వాటర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం గతంలో కేటాయించింది....

02



# హైదరాబాద్ లో రూ.1 కోటి విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్న పోలీసులు



మొదటిపేజీ తరువాయి ..


తరంగాలు న్యూస్ / డెస్క్ : హైదరాబాద్ నగరంలో రాచకొండ పోలీసులు రూ. 1 కోటి విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మల్కాజ్‌గిరి ఎస్‌ఓటీ, కీసర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 7 కిలోల ఓపీఎం, 2 కిలోల పాపిస్ట్రా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేయగా, మరో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్ బట్టబయలు**

రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగిల్ టీమ్ మరో విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించిన రూ. 3 కోట్ల హవాలా డబ్బును ముంబైలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేశారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగిల్ టీమ్ గుర్తించింది.

# వేములవాడ రాజన్న ఆలయంలో బూజుపట్టిన లడ్డూ..

## - స్పందించిన మంత్రి కొండా సురేఖ



మొదటిపేజీ తరువాయి ..

తరంగాలు న్యూస్ / వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నాణ్యత లేని లడ్డూలు విక్రయిస్తున్నారంటూ భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. లడ్డూలకు బూజు పట్టాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూలు ఉంచిన ట్రేల నుంచి దుర్వాసన వస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదాన్ని ఇలా విక్రయించడమేంటని భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**స్పందించిన మంత్రి కొండా సురేఖ**

వేములవాడలో లడ్డూలకు బూజు పట్టిన ఘటనపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించారు. దేవాలయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని మంత్రి సూచించారు. ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లడ్డూ ప్రసాదంపై భక్తుల నుంచి విమర్శలు రావడంతో ఆహార భద్రతా అధికారులకు లేఖ రాసినట్లు ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఆలయ పవిత్రతను కాపాడుతామని, భక్తుల మనోభావాలను గౌరవిస్తామని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

# పేదింటి విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన కవిత



తరంగాలు న్యూస్ / డెస్క్ : పేదింటి విద్యార్థిని చదువు కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అండగా నిలిచారు. ముషీరాబాద్‌కు చెందిన ఆశ్రితకు మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్‌లో కంప్యూటర్ సైన్స్‌లో సీటు లభించింది. అయితే, ఇటీవల ఆశ్రిత తండ్రి హఠాన్మరణం చెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంది. ఆశ్రిత కాలేజీ ఫీజు చెల్లించడం ఆ కుటుంబానికి భారంగా మారింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు కవిత దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కవిత, విద్యార్థిని కాలేజీ ఫీజు మొత్తాన్ని తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ ఆశ్రిత మొదటి సంవత్సరం ఫీజు మొత్తాన్ని ఆమె తల్లికి అందజేశారు.

# ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫిన్ టెక్ వ్యవస్థగా భారత్

మొదటిపేజీ తరువాయి ..

తరంగాలు న్యూస్ / డెస్క్ : భారత ఫిన్‌టెక్ రంగం ప్రపంచ వేదికపై తన బలాన్ని చాటుకుంటోంది. స్టార్టప్‌లకు నిధుల సమీకరణలో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా భారత్ అవతరించింది. 2025 మొదటి తొమ్మిది నెలల్లో మన దేశంలోని ఫిన్‌టెక్ స్టార్టప్‌లు ఏకంగా 1.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 13,300 కోట్లు) నిధులను సమీకరించాయి. ఈ విషయాన్ని ప్రముఖ ప్రైవేట్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ 'ట్రాక్సన్' శుక్రవారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది. నివేదిక ప్రకారం, ఈ ఏడాది తొలి దశ (ఎర్లీ-స్టేజ్) స్టార్టప్‌లకు నిధులు పెరగడం విశేషం. 2024లో ఇదే సమయానికి 555 మిలియన్ డాలర్లుగా ఉన్న పెట్టుబడులు, ఈ ఏడాది 598 మిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇది వర్ధమాన కంపెనీలపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోంది. అయితే, చివరి దశ (లేట్-స్టేజ్) స్టార్టప్‌ల నిధులు మాత్రం 1.2 బిలియన్ డాలర్ల నుంచి 863 మిలియన్ డాలర్లకు తగ్గాయి. సీడ్-స్టేజ్ ఫండింగ్ కూడా 129 మిలియన్ డాలర్లకు తగ్గింది. ఈ కాలంలో రెండు అతిపెద్ద ఫండింగ్ రౌండ్లు జరిగాయి. గ్రో సంస్థ సిరీస్ ఎఫ్ రౌండ్‌లో 202 మిలియన్ డాలర్లు, వీవర్ సర్వీసెస్ 170 మిలియన్ డాలర్ల నిధులను సమీకరించాయి. ఇదే సమయంలో మొత్తం 23 కంపెనీల టేకోవర్లు జరిగాయి. వీటిలో రిజల్టిక్స్‌ను డిజినెక్స్ సంస్థ 2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం అతిపెద్ద ఒప్పందంగా నిలిచింది. అంతేకాకుండా, శే-షాసాయి అనే సంస్థ ఐపీవోకి రాగా, కొత్తగా రెండు యూనికార్న్‌లు కూడా ఆవిర్భవించాయి. దేశంలో ఫిన్‌టెక్ పెట్టుబడులకు కర్ణాటక రాజధాని బెంగళూరు ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. మొత్తం నిధులలో 52 శాతం వాటాతో బెంగళూరు అగ్రస్థానంలో ఉండగా, 22 శాతం వాటాతో ముంబై రెండో స్థానంలో నిలిచింది. ఈ నివేదికపై ట్రాక్సన్ సహ వ్యవస్థాపకురాలు నేహా సింగ్ మాట్లాడుతూ, "నిధుల సమీకరణలో కొంత మందగమనం ఉన్నప్పటికీ భారత ఫిన్‌టెక్ రంగం ఎంతో పటిష్ఠంగా ఉంది. తొలి దశ స్టార్టప్‌లపై పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గలేదనడానికి కొత్త యూనికార్న్‌ల ఆవిర్భావమే నిదర్శనం," అని తెలిపారు. "బెంగళూరు, ముంబై వంటి నగరాలు ఆవిష్కరణలకు కేంద్రంగా ఉ ఒడటం భారత స్టార్టప్ వ్యవస్థ పరిణతికి సంకేతం. భవిష్యత్తులో ఈ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు మరింత పెరిగి, దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులు పెరుగుతాయని ఆశిస్తున్నాము," అని ఆమె వివరించారు.

# ఒకవైపు సొంత పార్టీ మరోవైపు బంధువు

## - క్లారిటీ ఇచ్చిన తలసాని



జూబ్లీహిల్స్‌లో తమ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసమే పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి.. తేల్చిచెప్పారు. బంధుత్వం వేరు, రాజకీయ అనుబంధం వేరని స్పష్టం చేస్తూ, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అన్ని ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి దివంగత మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ బరిలో ఉన్నారు. అయితే, నవీన్ యాదవ్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బంధువు కావడంతో, ఆయన మద్దతు ఎవరికి ఉంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఈ ప్రచారంపై సికింద్రాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లసాని స్పష్టత ఇచ్చారు. "నవీన్ యాదవ్‌తో నాకు బంధుత్వం ఉన్న మాట నిజమే. గతంలో అతనికి రాజకీయంగా కొన్ని సూచనలు కూడా ఇచ్చాను. కానీ, ఇప్పుడు పరిస్థితులు వేరు. నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నాను. అలాంటప్పుడు మా పార్టీ అభ్యర్థిని కాదని వేరే వారికి ఎలా మద్దతిస్తాను?" అని తలసాని ప్రశ్నించారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని ఆయన పునరుద్ఘాటించారు. పార్టీ కార్యక్రమాల్లో తాను చురుగ్గా పాల్గొంటున్నానని తలసాని గుర్తుచేశారు. ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా గురువారం కేటీఆర్‌తో కలిసి బస్ భవన్‌కు వెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. తన విధేయత ఎప్పటికీ బీఆర్ఎస్ పార్టీకేనని,

# బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా



మొదటిపేజీ తరువాయి... అయితే, పార్థసారథి అనే వ్యక్తి ఈ మొత్తం ఐదెకరాల భూమి తనదేనంటూ అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ పత్రాలతో కోర్టును ఆశ్రయించాడు. వాస్తవానికి ఈ భూమి సర్వే నంబర్ 403 కాగా, అతను 403/52 అనే నకిలీ సర్వే నంబర్‌ను సృష్టించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. కోర్టులో కేసు విచారణలో ఉండగానే, పార్థసారథి ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, బౌన్సర్లు, వేటకుక్కలను కాపలాగా ఉంచాడు. లోపల తాత్కాలిక షెడ్లు నిర్మించి, భూమిని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. వాటర్ రిజర్వాయర్ నిర్మాణానికి వెళ్లిన జలమండలి సిబ్బందిని అడ్డుకోవడంతో పాటు, స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. హైడ్రా సిబ్బంది ప్రత్యేక యంత్రాలతో కబ్జాదారు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, షెడ్లను పూర్తిగా కూల్చివేశారు. అనంతరం 5 ఎకరాల భూమి చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. భూకబ్జాకు పాల్పడిన పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకొని వెంటనే ఎన్నికలు జరిపించాలి - ఈటల రాజేందర్



మొదటిపేజీ తరువాయి... దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిగినవి షెడ్యూల్డ్ ట్రైబల్, షెడ్యూల్ క్యాస్ట్ అని, వారి జనాభా ఎంత ఉ ంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 90 శాతం మంది ఉంటే 90 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు.

మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం జరగాలంటే గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు, జిల్లా పరిషత్తులు సమర్థంగా నడవాలని అన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలు రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చి ఎన్నికలు జరుపుతామని కాంగ్రెస్ చెప్పిందని, ఇప్పుడు ప్రజలకు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు.

**కోర్టులు రిజర్వేషన్లను కొట్టి వేశాయి**

మహారాష్ట్రలో ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా పదవులు పోయాయని గుర్తు చేశారు. బీహార్‌లో, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉ న్నప్పటికీ రిజర్వేషన్లను కోర్టులు కొట్టివేస్తే ఏమీ చేయలేకపోయామని అన్నారు. దేశంలో ఇంత చరిత్ర కళ్ళ ముందు కనిపిస్తున్నా కాంగ్రెస్ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయటం మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం మోసం చేయకుండా, 42 శాతం రిజర్వేషన్‌తో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

గతంలో పనిచేసిన వార్డు మెంబర్లు, సర్పంచులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశా-రు. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తున్నారని, వీరికి మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. గత దసరాకు ఇస్తామని చెప్పిన బిల్లులు ఈ దసరాకు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. పనులు చేసిన వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలోపే పాత బిల్లులన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ ఛార్జీలు రావడం లేదని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని అన్నారు. విద్యార్థులకు భోజనం పెట్టలేని పరిస్థితుల్లో సరఫరాదారులు కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస-్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు కనీసం అన్నం పెట్టాలనే ఆలోచన కూడా లేదా అని మండిపడ్డారు.

అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గెస్ట్ లెక్చరర్లు సైతం వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన సరిగా లేదనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ గెలుపు రేవంత్ రెడ్డిదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, అన్ని వర్గాలు కేసీఆర్‌ను కాదనుకుని ఓటు వేయడం వల్ల గెలిచారని అన్నారు.

**ఇది ప్రజాస్వామ్యమనే విషయం మర్చిపోవద్దు**

ఆరోగ్యం, విద్యతో పాటు వివిధ శాఖల్లో ఉన్న చిన్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అదే రోజు చెక్కులు అందజేస్తామని చెప్పిన హామీ నె-రవేరలేదని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడుతున్నారని, కానీ మీరు అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. అప్పుల గురించి గతంలో ఎన్నోసార్లు అసెంబ్లీలో మాట్లాడారని గుర్తు చేశారు. అన్నీ తెలిసి కూడా హామీలు ఎందుకు ఇచ్చారని నిలదీశా-రు. ఎండాకాలంలో కొనుగోలు చేసిన సన్న వడ్లకు ఇప్పటి వరకు రూ. 500 బోనస్ రాలేదని, రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో జరగలేదని విమర్శించారు.

# భగ్గుమన్న ఓరుగల్లు

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే అగ్రవర్ణాల కుట్ర
- జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో
- రిజర్వేషన్లపై పిటిషన్ వేసిన రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం
- రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులే
- బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు అధర్మం
- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : ఓరుగల్లు జిల్లా ఒక్కసారి భగ్గుమన్నది. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో భారీ సంఖ్యలో బీసీ లోకమంతా రోడ్లపైకి వచ్చి హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ కజంక్షన్ వద్ద రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జీవో 9 కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించిన రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ బీసీ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కింది నుంచి పై కోర్టుల వరకు వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదన్నారు. హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదే పదే ప్రశ్నించిందని, ఒకవేళ గవర్నర్ ఆమోదం కనుక బీసీ రిజర్వేషన్లకు ఉంటే రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ, బీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ ఎందుకు బాధ్యత తీసుకోలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై బిజెపి గల్లీలో మాట..ఢిల్లీలో మాట వినిపిస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని బిజెపి నాయకులు పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఉంటే.. గవర్నర్ సానుకూలంగా నిర్ణయం తీసుకునే వారన్నారు. బీసీల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూనే..బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని మండిపడ్డారు. ఒక పార్టీపై ఇంకొక పార్టీ నిందలు వేసుకుంటూ బీసీలను బలి పశువులను చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే అగ్రవర్ణాలు చేసిన కుట్రలన్నారు. జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలంతా రోడ్లపైకి వచ్చి భారీ ఎత్తున రాస్తారోకో ధర్నా, కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై పిటిషన్ రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను బీసీ నాయకులు దగ్ధం చేశారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ...రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులేనని, బీసీ సమాజమంతా రెడ్డి కులస్తులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు, బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు అధర్మమని, బీసీ రిజర్వేషన్లు ధర్మమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే రాష్ట్రపతి, గవర్నర్ ల వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులను అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. లేని యెడల భారతీయ జనతా పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వంతో ఢిల్లీలో పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ హన్మకొండ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, గడ్డం భాస్కర్, పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, వైద్యం రాజగోపాల్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దాడి మల్లయ్య యాదవ్, మాదం పద్మజదేవి, తమ్మెల శోభరాణి, తడక సుమన్ గౌడ్, పాండవుల సురేష్, వేముల మహేందర్ గౌడ్, తెల్ల సుగుణ, కిషోర్, తంగళ్లపల్లి అరుణ, రమేష్, బూర్గుల ప్రమోద, కామగాని మౌనిక గౌడ్, గొట్టె మహేందర్, కందికొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ కు చిత్తశుద్ధి లేదు

- బీసీ ల ఆత్మగౌరవం దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ వైఖరి
- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసే విషయం సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు ముందే తెలుసు
- ఏదేమైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే
- లేదంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.వన్నాల వెంకటరమణ



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.వన్నాల వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు మళ్లీ అన్యాయమే జరిగిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అందరి ముందు నేను నిన్ను కొట్టినట్టు నటిస్తా... నీవు ఏడ్చినట్టు నటించు అన్నట్లు ఉంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు అన్నారు.బీసీ సమాజంతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకలాడుతుందని, ఇప్పటికైనా బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేయాలన్నారు.గురువారం బీసీ రిజర్వేషన్ల జీవోను స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసే విషయం సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రులకు ముందే తెలుసు. కావాలనే తెలంగాణ ప్రజలతో నాటకాలు ఆడుతూ ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ పబ్బం గడుపు కుంటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను దాటవేస్తుందని మండిపడ్డారు. భారతదేశ చరిత్రలో సుప్రీంకోర్టు, హైకోర్టు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్టే ఇచ్చిన దాఖలలు ఎప్పుడు లేదని మొట్ట మొదటి సారిగ అది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. 60 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ, బీసీల మీద ఎప్పుడు ప్రేమ,చిత్తశుద్ధి చూపలేదు.బీసీలు అంటే ఒక ఓటర్లుగా చూసింది తప్ప వాళ్ళ అభివృద్ధికి పాటుపడలేదు.భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బీసీల కు అండదండగా ఉంటూ బీసీలలో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ బీసీల జపం చేస్తుంది.బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణగదొక్కడం కోసమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎలక్షన్ల పేరుతో ఒక డ్రామా చేస్తుంది. మీకు దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ 42 శాతం ప్రకారం బీసీ ఎమ్మెల్యేలను, బీసీ మంత్రులను చెయ్యండి. అప్పుడు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు తప్ప ఇట్లాంటి డ్రామాలకు బీసీలు విచ్చిన్నం కారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీనీ ముఖ్యమంత్రి చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై న్యాయస్థానం స్టే ఇవ్వడం సరికాదు నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయద్దు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న స్టే విధించడం బీసీ హక్కులను కాల రాసింది కాంగ్రెస్ ప్రభుత్వం రెండు, మూడు రోజులు సమగ్రంగా విచారించాల్సి ఉన్నప్పటికీ హడావిడిగా ఎందుకు తీర్పు ఇచ్చారు.ఇప్పటికైనా సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపరమైన లొసుగులు సవరణలు చేసుకొని ఎన్నికలు అదే సమయానికి సజావుగా జరిగేటట్టు చూసి తెలంగాణ ప్రభుత్వం ప్రజల యొక్కవిశ్వాసాలను, ప్రతిష్టను, హుందాతనాన్ని కాపాడాలన్నారు. బీసీలంతా ఈ సమయం లో కలిసికట్టుగా ఈ ప్రభుత్వం మీద పోరాడి మన రిజర్వేషన్లు సాధించుకోవాలని పొన్నాల వెంకటరమణ పిలుపునిచ్చారు.

# పోలియో చుక్కలు తప్పక వేయించాలి

- తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు వారికి వ్యాక్సిన్ వేయించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించకుండా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన సబ్ నేషనల్ పోలియో వ్యాక్సినేషన్ పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ వరంగల్ పట్టణ ప్రాంతంలో ఈ వ్యాక్సినేషన్ ఆదివారం 12 అక్టోబర్ 2025 రోజున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు పల్స్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తమ పిల్లలను వ్యాక్సినేషన్ సెంటర్కు తీసుకువచ్చి వ్యాక్సినేషన్ ఇప్పించాలని తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో సి కె ఎం, ఎంజీఎం ,చింతల్, దేశాయిపేట ,పోర్ట్ వరంగల్ ,కీర్తి నగర్ , రంగషాయిపేట, ఎస్ ఆర్ ఆర్ తోట ,కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 20121 మందికి 101 వ్యాక్సినేషన్ సెంటర్ల ద్వారా ఏడు బస్టాండ్ రైల్వే స్టేషన్ ట్రాన్సిస్ట్ పాయింట్ల ద్వారా 7 మొబైల్ టీం ల ద్వారా వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి వ్యాక్సినేషన్ సెంటర్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వ్యాక్సినేషన్ ఇవ్వడం కొనసాగుతుందని, అలాగే ట్రాన్సిస్ట్ పాయింట్లలో 24 గంటలు నిర్వహిస్తామని వివరించారు.కావున ప్రజలు స్వచ్ఛందంగా పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్, బీజేపీ నేతలే అడ్డు

- రిజర్వేషన్లను 50 శాతం పెంచకుండా 2018లో బి ఆర్ఎస్ చట్టం చేసింది
- 42 శాతం బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- వరంగల్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకిరేకంటి మోహన్ గౌడ్



హనమకొండ ప్రతినిధి, అక్టోబర్ 10,తరంగాలు : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలే అడ్డుకున్నాయని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నకిరేకంటి మోహన్ గౌడ్ ధ్వజమెత్తారు. శుక్రవారం హనుమకొండలో ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా ఆ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. 2018లో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్ 50 శాతం పెంచకుండా చట్టం చేసిందని, అదే ఉరితాడుగా తయారైందని అన్నారు. 2019లో ఎన్నికలు జరిపిన వెంటనే ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న కులగణన చేసి జీవో ఇచ్చేదన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే ఇంపీరికల్ డాటా అవసరమని హైకోర్టు చేసిన సూచనతో ప్రభుత్వం సైంటిఫిక్ గా అధ్యయనం చేసి జీవో9 తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బిల్లును అసెంబ్లీలో ఆమోదించి పంపితే బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం దానిని చట్టం కాకుండా నిలిపి వేసిందని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీల నోటి కాడి ముద్దను దూరం చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కోర్టులను, చట్టాలను గౌరవిస్తుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే చట్టబద్ధంగా ఎన్నికలకు వెళ్తుందని మోహన్ గౌడ్ చెప్పారు.

# ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి,అక్టోబర్ 10,తరంగాలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి యార్డ్ లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, పత్తి రైతులతో సంభాషించారు.మొక్కజొన్న నాణ్యతను, పత్తి రైతుల లాట్ ధరలను పరిశీలించారు. ఊహించని వర్షాల కారణంగా పత్తి పంట నాణ్యత దెబ్బతిందని, ఈ సమస్య కారణంగా తేమ శాతం 12శాతం నుండి 20శాతం కి పెరిగిందని, పత్తి రైతులు ఎం ఎస్ పి సేకరణను ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు. మార్కెట్ యార్డ్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిసిఐ కార్యకలాపాలు, ఎం ఎస్ పి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. హెల్ప్ డెస్క్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావడానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చలువ పందిళ్ళు వంటి తాత్కాలిక షెడ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సెక్రటరీ జి ఆర్ -2, యార్డ్ సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు పరిశ్రమ సభ్యులు హాజరయ్యారు.

# స్టడీ మెటీరియల్ వితరణ



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 10, (తరంగాలు ) : ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్ షిప్స్ పరీక్ష ఒక గొప్ప అవకాశమని మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు %శ్రీ%మంగు జయప్రకాశ్ అన్నారు. 10 అక్టోబర్ 2025 శుక్రవారం రోజున ప్రముఖ స్వచ్ఛంద సేవకుడు పల్లె రాజిరెడ్డి ఆధ్వర్యంలో హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ద్వారా పల్లె చిలకమ్మ,కృష్ణారెడ్డి ల జ్ఞాపకార్థం హిమ్మత్ నగర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ యస్ యస్ స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ మండలం లోని కూనూరు గ్రామానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవకుడు పల్లె రాజిరెడ్డి సేవలకు మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రుణపడి ఉన్నారన్నారు. పల్లె రాజిరెడ్డి మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ పా-ఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్,టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష సామాగ్రి డిక్షనరీలు అందించామని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రగతి కోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాగి ఎల్లారెడ్డి కడారి సాంబరాజు, పసునూరి కవిత, గాదె వెంకటస్వామి, వెంగల జితేందర్, దామెర ఉపేందర్, మోదుగు వనజత, పొరిక మంజుల, మాధవి, ప్రశాంత, లక్ష్మి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన పడిదల నవీన్ కుమార్



నర్సంపేట ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డిని యంగ్ ఎంటర్ప్రెనర్ అవార్డు గ్రహీత,పీహెచ్ఎస్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అధినేత పడిదల నవీన్ కుమార్ పరామర్శించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం కాంతమ్మ చిత్రపటానికి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి యంగ్ ఎంటర్ప్రెనర్ అవార్డు గ్రహీత, పీహెచ్ఎస్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అధినేత పడిదల నవీన్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు మాజీ ఎమ్మెల్యే ఆరూరి పరామర్శ





హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 10,తరంగాలు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హాసన్ పర్తి మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిర్ర సుమలత భర్త విజయ్, వార్డ్ మెంబర్ కదారి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అదేవిధంగా బొనగాని లక్ష్మీ ప్రమాదవశాత్తు గాయపడి శ్రీ శరణ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వీరి వెంట మల్లారెడ్డిపల్లి పాక్స్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ ఉకంటి వనం రెడ్డి, హాసన్ పర్తి మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ అంచురి విజయ్, వరంగల్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, ఐనవోలు దేవస్థాన మాజీ చైర్మన్ మజ్జిగ జైపాల్ తదితరులు ఉన్నారు.

# ఆలోచనలు గొప్పగా ఉంటేనే విజయం సాధ్యం

## - మూవీ ఆడియో లాంచ్ లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ




హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు: ఆలోచనలు గొప్పగా ఉంటేనే విజయం సాధ్యమని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం అశోక హెూటల్ లో జరిగిన డ్రీమ్ బిగ్ ఆడియో మరియు వీడియో రిలీజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎల్ ఎన్.డాక్టర్ రామక్రిష్ణ పెరుమాండ్ల ముఖ్య అతిథిగా విచ్చేసి ఆత్మీయ అతిథుల మధ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ డా. రావుల రామకృష్ణ సినిమా పాటలు ఎంతో ప్రేరేపించాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాజానికి ఉపయోగపడే సోషల్ భావాలు ఉన్న సినిమాలకు ప్రోత్సాహం ఇస్తున్నారని అన్నారు. ఆలోచనలు గొప్పగా ఉంటేనే విజయం సాధ్యమని, ఆలోచనలకు అనుగుణంగా కష్టపడి నిజాయితీతో పనిచేయాలని, ముందు ముందు బావి తరాలకు ఉపయోగపడే సినిమాలు చేయాలని దానికి మా వంతు ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని, అన్నిటికంటే ముఖ్యంగా ఫిజియోథెరపిస్టు ఒక డైరెక్టర్ గా అడుగుపెట్టి ఎన్నో మంచి సినిమాలు చేయాలని పోరాటాల పురిటిగడ్డ వరంగల్ గడ్డ నుంచి అది సాధ్యమవుతుందని ప్రోత్సా హించారు. ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎన్ డా . ఒడితల రాము, డా. శివరామకృష్ణ,డా. సురేష్, డా. ప్రకాష్ ,డా. క్రాంతి కుమార్,డా. రాజ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - దేశ భవిష్యత్తు ఆడపిల్లలపై ఆధారపడి ఉంది





సంగెం, అక్టోబర్ 10,తరంగాలు : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై వంశీకృష్ణ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్యక్షతన జిల్లా విద్యా, వైద్యశాఖ, పోలీస్ శాఖ వారి సహకారంతో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నషాముక్త్ భారత అభియాన్ 5వ వార్షికోత్సవ వేడుకలు, అంతర్జాతీయ బాలిక దినోత్సవం సంగెం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ నుండి కె.ఫ్లోరెన్స్ , మండల విద్యాశాఖ అధికారి జి.రాము ,డిప్యూటీ డెమో కె. అనిల్ కుమార్ , డాక్టర్ రాకేష్, ఎస్సై కె. వంశీకృష్ణ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పావని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత అనేక రకాలైన మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆడపిల్లలు ఎందులోనూ తక్కువ కాదని బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. ఏ సమస్య వచ్చినా తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. అనంతరం ఫ్లోరెన్స్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో బయట సమాజంలో ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది ముఖ్యంగా మాదకద్రవ్యాలు వినియోగం లాంటి సమాచారం తెలిస్తే వెంటనే 1908 నువ్వు సంప్రదించవలసిందిగా తెలిపారు అదే విధంగా ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలని మన దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని తెలిపారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినిలు ఆత్మ నిగ్రహంతో ఉండాలని ఎల్లప్పుడూ మన మనసులోకి వచ్చే చెడు ఆలోచనలపై నియంత్రణ కలిగి ఉండాలని , అలాగే అక్షరాస్యత, లింగ సమానత్వం సాధించినట్లయితే మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలు లాంటివి ఆరోగ్యానికి చాలా హాని కలుగజేస్తాయని కావున మన చుట్టుపక్కల బంధువులలో ఎవరైనా వాడుతున్నట్లయితే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి రాము మాట్లాడుతూ విద్యార్థినిలు ఎలాంటి సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని అన్ని శాఖల వారు తమ కోసం పని చేస్తున్నామని ఉన్నత స్థాయికి ఎదిగిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పావని మాట్లాడుతూ మన దేశ అభివృద్ధి అనేది యువతపై ఆధారపడి ఉందని కావున వారు అనవసర ప్రలోభాలకు లోబడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,మత్తు పదార్థాల వినియోగం లాంటి సమాచారం తెలిసినట్లయితే 1908 కి గాని 14446 కి వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాటక ప్రదర్శన, నృత్యాలు, ఉపన్యాసాలు, పాటలు పాడారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినిలకు బహు-మతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం





వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న ఖరీఫ్ 2025-26 సీజన్లో ధాన్యం సేకరణ పై మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లతో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈఓ ఇంచార్జ్ డీఆర్డీఓ రాంరెడ్డి, డి ఏ ఓ అనురాధ డీసీఓ నీరజా, డీసీఎస్ఓ కిష్టయ్య డి యం సంధ్యారాణి, డిఎమ్ఓ సురేఖ, ఆర్టీవో శోభన్,లీగల్ మెట్రోలజీ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుండి ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సరియైన తూకం, తేమ శాతం, రవాణా, నిల్వ వంటి అంశాలలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లర్లు ధాన్యాన్ని సమయానికి దిగుమతి చేసుకోవలనని సూచించారు, లారీ ట్రాన్స్పోర్టర్లు సకాలంలో రవాణా ఏర్పాట్లు చేసి, రైతుల ధాన్యం ఎక్కడా ఆగకుండా చూడాలని సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్లో దాదాపు వరి ధాన్యం రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేయగా అందుకు గాను 266 ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడమైనది ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు వరి ధాన్యం తేమ శాతం పై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ లలో రికార్డింగ్లు వేయించినట్లయితే కొంతవరకు రైతులకు అవగాహన కలిగించిన వాళ్ళం అవుతామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు సెంటర్లను గతంలో కంటే 65 కొనుగోలు కేంద్రాలు ఎక్కువ పెంచడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లకు కూడా ధాన్యం రావాణ కొరకు వాహనాలు పెంచాలని ముందస్తు జాగ్రత్తల నిమిత్తం తగు సూచనలు ఇచ్చారు. సమీక్షలో పాల్గొన్న అధికారులు కొనుగోలు కేంద్రాల కార్యకలాపాలపై వివరణ ఇచ్చారు. కలెక్టర్ సంబంధిత శాఖలు సమన్వయంతో వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ గన్ని బ్యాగులు మరియు టార్పాలిన్ ముందస్తు జాగ్రత్తల నిమిత్తం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి అని మిల్లర్లు వారి మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం బ్యాంకు గ్యారంటీ చెల్లించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్యాడీ క్లీనర్లు,టార్పాలిన్ సమస్యలు రాకుండా,ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిఎంఓ సురేఖను ఆదేశించారు. ట్రాన్స్పోరటేషన్ మరియు బర్దాను సమస్య రాకుండా చూడాలని డీఎమ్ ని, మరియు రైస్ మిల్లర్ల ట్యాగింగ్ విషయం లో ఎలాంటి సమస్యలు తేలేతత్తకుండా చూడాలని డీసీఎస్ఓ ను ఆదేశించారు. పిపిసి సెంటర్లను గతంలో 103 సెంటర్ల గాను ప్రస్తుతం 47సెంటర్లను పెంచి మొత్తం 150 సెంటర్లు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేశామని, ట్రక్ షీట్ లేని వాటిని లోడింగ్ చేయకూడదని ప్యాడి క్లీనర్ ద్వారా క్లీన్ చేసిన ధాన్యాన్ని సెంటర్లోకి వచ్చేలా చూడాలని డి సి ఓ నీరజ పేర్కొన్నారు. జడ్పీ సీఈవో ఇన్చార్జ డిఆర్డిఓ రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం పంట అంచనా మేరకు ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున సెంటర్లను పెంచి త్వరగా ధాన్యం సేకరణ చేసేందుకు సెంటర్ నిర్వాహకులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు... సరియైన సమయానికి హార్వెస్ట చేసేలా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెలా రవీందర్, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ మరియు తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# రెండు కేసులలో ఇద్దరు నిందితులు అరెస్ట్



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,అక్టోబర్.10, తరంగాలు : రెండు కేసులలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం.. గూడూరు మండలం పడమటి తండాకు చెందిన తేజావత్ లైలాను నాలుగు సంవత్సరాల క్రితం గిర్ని తండాకు చెందిన భానోత్ వినోద్. (27) అను వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించడం జరిగిందని ఒక కుమారుడు అశ్విన్ తేజ్ (2) ఉన్నాడు. గత కొన్ని రోజులుగా భానోత్ వినోద్ అతని తల్లి బానోత్ కమిలి వినోద్ తాత అయిన బానోత్ రామకోటీలు అదనంగా ఐదు లక్షల కట్నం కావాలని వేధిస్తుండగా వేధింపులకు తట్టుకోలేక గత నెల 13న ఎలుకల మందు కూల్ డ్రింక్ లో కలుపుకొని త్రాగగా మహబూబాబాద్ లోని ధరణి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం గత నెల 19న హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కి తీసుకెళ్లే క్రమంలో మార్గ మధ్యలో మరణించగా మృతురాలి భర్త వినోద్ అత్త కమిలి వినోద్ తాత రామకోటిలపై గత నెల 20న కేసు నమోదు చేయడం జరిగిందని , శుక్రవారం నిందితుడు భానోత్ వినోద్ ను మొహబ్బత్ డిఎస్పీ ఇన్ తిరుపతిరావు అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలుకు పంపించడం అయినదని పేర్కొన్నారు. మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో కాలిబాట గురించి జరిగిన గొడవలో ఒక ఇద్దరు వ్యక్తులను కొట్టి గాయాల పరిచిన వ్యక్తి దాసరి కొమరమల్లు (40), కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి పైన కేసు నమోదు చేసి శుక్రవారం కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలుకు పంపించనైనదని తెలిపారు.

# పేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం



నయ తెలంగాణ న్యూస్ / గట్టుప్పల్, అక్టోబర్ 10: గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన భీమనపల్లి యాదయ్య మూడో కుమార్తె భీమనపల్లి కావ్యకు ఖమ్మంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ యూనివర్సిటీలో ఐదువేల ర్యాంకు వచ్చింది. నిరుపేద కుటుంబానికి చెందిన కావ్య ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆగిపోతుందని తెలుసుకొని మానవతా దృక్పథంతో ఏల్వి ఫౌండేషన్ అధినేత డాక్టర్ భాస్కర్ తమ్ముడు అశోక్ స్పందించి స్వయంగా వచ్చి భీమనపల్లి కావ్యకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. కావ్య మంచి డాక్టర్గా మారి ప్రజాసేవలో నిలవాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవ చేయగల వైద్యురాలిగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నానని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఏల్వి ఫౌండేషన్ సభ్యులు, కావ్య కుటుంబ సభ్యులు గుండెబోయిన కిరణ్, దెందే బీరప్ప, చాపల మారయ్య, రావుల పర్వతాలు, భీమనపల్లి సత్తయ్య, భీమనపల్లి అచ్చయ్య, తలారి సాయిలు, గంగనబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలి

- **సమాచార హక్కు చట్టం అమలు ప్రతి ఒక్కరి బాధ్యత,**
- **అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్.**



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధ్యక్షతన దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, డి.ఎస్.పి తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత దుకాణదారులకు తగిన రక్షణలు పాటిస్తూ టపాసులను జాగ్రత్తగా అమ్మకాలు కొనసాగించాలని, అమ్మకాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సేఫ్టీ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అమ్మకాల కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు. ప్రజలు టపాసులు కాల్చే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.సమాచార హక్కు చట్టం - 2005, అమలు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాలకు చెందిన సమాచార దరఖాస్తులను త్వరితగతిన దరఖాస్తుదారులకు పారదర్శకంగా, వేగంగా సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సమాచార వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా శుక్రవారం జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహించి హాజరైన అధికారులతో సమాచార హక్కు చట్టం ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్ కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, స్టేషన్ హౌస్ ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి లో ఘనంగా పోషణ మాసోత్సవాలు...






కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,అక్టోబర్. 10, తరంగాలు: శుక్రవారం ఉప్పరపల్లి రైతు వేదిక లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీడీఓ హాజరు కావడం జరిగింది ఎంపీడీఓ మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింతలు, పిల్లలు మంచి పౌష్టిక ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని చెప్పడం జరిగింది. సూపర్వైజర్ దుర్గా వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు. ప్రతిరోజు ఆకుకూరలు పండ్లు కూరగాయలు తీసుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుంది మరియు ఏఎన్ఎం వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది పంచాయతీ కార్యదర్శి రంజిత్ మాట్లాడుతూ ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పడం జరిగింది మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపాలని తలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె.క్రాంతి, సూపర్వైజర్ కే. దుర్గ ,ఏఎన్ఎం రాని, పంచాయతీ కార్యదర్శి రంజిత్ ,నాగార్జున అంగన్వాడి టీచర్లు, ఆశాలు తల్లులు చూశారా బాలికలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మండవ లక్ష్మణ్ రావుకు ఘన నివాళులు



ఖానాపురం, అక్టోబర్ 10, తరంగాలు : ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ సొసైటీ చైర్మన్ మండవ లక్ష్మణ్ రావు (78) అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం నర్సంపేటలోని లక్ష్మణ్ రావు స్వగృహంలో మండవ లక్ష్మణ్ రావు పార్థివ దేహం పై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,మాజీ ఎంపీపి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్ది శ్రీనివాస్,పరిటాల నాగేశ్వర్ రావు ,పలస రమేష్,పోడుపు గంటి మధు,ఎడ్ల భిక్షంరెడ్డి,చాగంటి వెంకటేశ్వర్లు,బూర సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రిజర్వేషన్లను అడ్డుకోవడం వల్లనే బీసీలకు అన్యాయం

## - జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 10,తరంగాలు బీజేపీ రిజర్వేషన్లను అడ్డుకోవడం వల్లనే బీసీలకు అన్యాయం జరిగిందని జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య అన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రాష్ట్రపతికి మరియు గవర్నర్ కి ఆమోదం కొరకు పంపారు. 6 నెలలు అయినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లనే హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే ఇచ్చారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇవ్వడానికి మాత్రం రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకున్నారు. ఉన్నత కులాల వారి మీద ఉన్న ప్రేమ బీసీ ల పట్ల లేదనేది అర్థమవుతుంది. బిసి ప్రధానినని చెబుతున్న మోడీ బీసీలకు అన్యాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకొని, అన్ని రాజకీయ పార్టీలను, బీసీ సంఘాలను కలుపుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.న్యాయంగా ఇవ్వాల్సిన 42శాతం రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యేలు





వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు బీజేపీ రిజర్వేషన్లను అడ్డుకోవడం వల్లనే బీసీలకు అన్యాయం జరిగిందని జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య అన్నారు.రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రాష్ట్రపతికి మరియు గవర్నర్ కి ఆమోదం కొరకు పంపారు. 6 నెలలు అయినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లనే హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే ఇచ్చారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇవ్వడానికి మాత్రం రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకున్నారు. ఉన్నత కులాల వారి మీద ఉన్న ప్రేమ బీసీ ల పట్ల లేదనేది అర్థ-మవుతుంది. బిసి ప్రధానినని చెబుతున్న మోడీ బీసీలకు అన్యాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకొని, అన్ని రాజకీయ పార్టీలను, బీసీ సంఘాలను కలుపుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.న్యాయంగా ఇవ్వాల్సిన 42శాతం రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్





మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : శుక్రవారం సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నందు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పుస్కోస్ ప్రైవేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- మత ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారి చర్య తీసుకోవాలి
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు వర్ధన్నపేట మండల కేంద్రంలోని పుస్కోస్ ప్రైవేట్ పాఠశాలపై మండల మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాలల్లో మత ప్రచారాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల పై ఇతర మత పుస్తకాలను బలవంతంగా రుద్దుతూ చర్చి లో పనిచేస్తున్న మత ప్రచారకులైన ఫాదర్స్ తో విద్యార్థులకు వాటిని నేర్పించేందుకు ప్రయత్నం చేస్తున్న పాఠశాలపై చర్య తీసుకొని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని పేర్కొన్నారు. లేదంటే ఆ పాఠశాల పై చర్య తీసుకునే విధంగా పై అధికారులకు తెలియజేసి పోరాటం చేస్తామని తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నక్క హర్షిత



వరంగల్ ప్రతినిధి,10 అక్టోబర్, తరంగాలు : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 ద్వారా డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన నక్క హర్షిత శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారదను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. నక్క హర్షిత వరంగల్ జిల్లా లో డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ పొందనున్నారు.

# నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని విద్యార్థులు రైతులకు చేరువ చేయాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10,తరంగాలు : నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని విద్యార్థులు రైతులకు చేరువ చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ఎల్కుర్తి హవేలీ గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మాట్లాడారు. వ్యవసాయ విద్యార్థులు ,శాస్త్రవేత్తలు మరియు రైతులకు మధ్య వారధిగా ఉండి నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని రైతాంగానికి పరిచయం చేయాలని అన్నారు.రానున్న కాలంలో వ్యవసాయంలో జరిగే నూతన మార్పులకు, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులను సన్నద్ధం చేస్తూ వారికి తోడుగా నిలబడాలని కోరారు. అలాగే సదస్సు నిర్వహించి ఆధునిక పద్ధతులను రైతులకు అర్థమయ్యేలా చెప్పడమే కాక చూపిస్తున్నందుకు అభినందించారు. ప్రస్తుత వ్యవసాయంలో వరి, పత్తి పంటల కోతలు ఉన్నందున మార్కెటింగ్ పరంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది. వరి కొనుగోలు కేంద్రాలను, పత్తి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ సహపరిశోధన సంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి రైతులు తక్కువ ఖర్చుతో అత్యధిక దిగుబడిని పొందడానికి, నేల ఆరోగ్యాన్ని తప్పకుండా కాపాడాలని, ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని, కూలీల కొరత వల్ల వ్యవసాయంలో యాంత్రికరణను రైతులు అలవర్చుకోవాలని కోరారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరీ పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, గింజ మచ్చ తెగులు మరియు కంకి నల్లి నివారణ చర్యలను వివరించారు. అధిక వర్షాల వల్ల పత్తి పంటలో ఎండు తెగులు మరియు కాయ కుళ్లు తెగులు గురించి వివరించారు. యాసంగి లొ వివిధ పంటలను విత్తన శుద్ధి చేసి పురుగు తెగులు నివారించుకొని అధిక దిగుబడి పొందాలని వివరించారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారినీ కె అనురాధ మాట్లాడుతూ పత్తి రైతులు తప్పకుండా " కెపాసి కిసాన్ యాప్" లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొందరు అభ్యుదయ రైతులు వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. రైతులు వారి సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. వీటితో పాటు భాగంగా వరల్డ్ ఎగ్ డే సెలబ్రేషన్స్ కూడ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బి. వి. రాజ్ కుమార్, డాక్టర్ ఆర్. విశ్వతేజ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ రమేష్ , డాక్టర్ నరేందర్ , గోపిక ,ప్రజ్ఞ , కృషి విజ్ఞాన కేంద్రం, మామునూర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసు, మండల రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, 9 గ్రామాల రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పిరియన్స్ ప్రోగ్రామ్ విద్యార్థి, విద్యార్థినులు, ఏఈవో లు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



పాలేరు ఆర్సీ, 10 అక్టోబర్, (తరంగాలు) కూసుమంచి మండలం లోని పలు గ్రామాలలో శనివారం (నేడు) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాలేరు, కూసుమంచి ఏఈ తావుర్యా, అశోక్ లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాలేరు సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మరమ్మతుల నేపథ్యంలో పాలేరు, నాయకన్ గూడెం, హర్యాతండ, వాల్యా తండ, మల్లాయి గూడెం, జుజ్జులరావుపేట, భోజ్యాతండ గ్రామాలలో ఎల్టీ లైన్, అగ్రికల్చర్ లైన్లలో మరమ్మతుల నేపథ్యంలో అంతరాయం ఉంటుందని ఏఈ బీ తావుర్యా తెలిపారు. అలాగే పోచారం సబ్ స్టేషన్ పరిధిలోని పోచారం, కిష్టాపురం గ్రామాలలో కూడా ఇంటి అవసరాలు, వ్యవసాయ వినియోగ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరా అంతరాయం ఉంటుందని కూసుమంచి ఏఈ అశోక్ తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

# బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ గుట్టు రట్టు

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెలువరించిన తాజా తీర్పుపై స్పందించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న..



పాలేరు ఆర్సీ, 10అక్టోబర్ (తరంగాలు) : బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు రట్టైందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీ వర్గాలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది. తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, కావాలనే హైకోర్టు విచారణను వాయిదా వేయించి స్టే తెచ్చుకోవడం ద్వారా బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకుంది. ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది." అని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైంది. ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుంది.

# సుప్రీంకోర్టు జడ్జి పై జరిగిన దాడిని ఖండించిన అఖిలపక్ష నాయకులు



పాలేరు ఆర్సీ,10సెప్టెంబర్ (తరంగాలు) : సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే చర్యగా తిరుమలాయపాలెం మండల అఖిలపక్ష నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ అధ్యక్షతన జరిగిన ఈ అఖిలపక్ష సమావేశంలో మందడి ఇజ్రాయిల్ , సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, బీఎస్పీ మండల నాయకులు కొమ్ము పూలే , మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యం పునాది అయినా న్యాయవ్యవస్థ పై దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని ఖమ్మం అఖిలపక్ష నాయకులు తీవ్రంగా ఖండించారు . సుప్రీంకోర్టు జడ్జి పై జరిగిన జాడి ఘటన దేశవ్యాప్తంగా ఆందోళనకు కారణం అవుతుందని పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన అఖిలపక్ష సమావేశం లో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సిపిఎం సిపిఐ బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. న్యాయమూర్తులపై దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నం అని న్యాయమూర్తుల భద్రత కాపాడడంలో ప్రభుత్వ వైఫల్యానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే నిందితులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి ముప్పు.. దేశ న్యాయవ్యవస్థ స్వతంత్రతకు భంగం కలిగించే ప్రయత్నాలను కఠినంగా అరికట్టాలి. జడ్జిపై దాడి ప్రజాస్వామ్య విలువల పై నేరుగా దాడి చేసినట్టే మాట్లాడినారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు దేశ న్యాయం రాజ్యాంగం పరిరక్షణ ప్రతీకలు. వారిపై దాడి చేస్తే అది దేశ ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే చర్య అని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను తక్షణమే అణిచివేయకపోతే న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని, దేశంలో న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యతని, జడ్జి పై దాడి అంటే ప్రజాస్వామ్య విలువల పై దాడి చేసినట్టే అని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని భవిష్యత్తులో జడ్జీల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విచారణ జరిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బోడ మంచానాయక్, బీఎస్పీ మండల నాయకులు కొమ్ము పూలే, రైతు సంఘం నాయకులు తుళ్లూరి నాగేశ్వరరావు, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బావ్ సింగ్, పప్పుల ఉపేందర్ , టీయూడబ్ల్యూజేయు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు , నవీల బాబు తదితరులు పాల్గొన్నారు..

# బీసీలకు దయాకర్‌రావు చేసిందేమిటి..?

- ❖ బీసీల గురించి దయాకర్‌రావు మాట్లాడడం హాస్యాస్పదం
- ❖ నీ రాజకీయ జీవితంలో ఏనాడ్కైనా బీసీల గురించి కొట్లాడావా..?
- ❖ బీసీలపై కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకిస్తే పుట్టగతులుండవ్
- ❖ బలహీన వర్గాల గురించి దేశంలో పోరాటం చేస్తున్నదే కాంగ్రెస్
- ❖ బీసీల బిల్లుపై అసెంబ్లీలో మద్ధతు... మండలిలో వ్యతిరేకించిది బీఆర్ఎస్
- ❖ ముందు బీసీల రిజర్వేషన్లపై బీఆర్ఎస్ స్టాండ్ ఏంటో తెలుసుకో
- ❖ దయాకర్‌రావు వ్యాఖ్యలను బీసీ సమాజం విశ్వసించదు
- ❖ యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్, మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : బీసీలకు దయాకర్‌రావు చేసిందేమిటని.. యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్,మండల ఉ పాధ్యక్షుడు కుల్ల యాకాంతం ప్రశ్నించారు. శుక్రవారం హనుమకొండ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలపై కుల్ల యాకాంతం కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీల గురించి కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి ప్రజల దీవెనలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఇచ్చిన హామీ అమలుకు బీసీలకు న్యాయం చేసేందుకు చట్టాలను గౌరవిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు కుల గణన మొదలుకుని కమీషన్ సహా అన్ని చర్యలు తీసుకున్న సంగతి దయాకర్‌రావు మరిచిపోయి మాట్లాడడం ఆయనకు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కుల్ల యాకాంతం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేని దయాకర్ రావు పిచ్చి పిచ్చిగా మాట్లాడితే నీ మాటలు నమ్మడానికి ప్రజలు ఎవరు సిద్ధంగా లేరని అన్నారు. గతం 3 దశాబ్దాలుగా నువు చేస్తున్న కుట్ర రాజకీయాలను భరించిన ప్రజలే ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తి చేతిలో నిన్ను ఓటమి పాలు చేసి ఇంటికి సాగనంపారనే విషయాన్ని మరిచి మాట్లాడితే రానున్న రోజుల్లో మరింత దిగజారి పోవడం ఖాయని అన్నారు. దయాకర్‌రావు రాజకీయ జీవితంలో అంత ఇంత అనుభవం అని చెప్పుకునే నువ్వు రాజకీయ జన్మనిచ్చిన పార్టీకి ద్రోహం చేసి మంత్రి పదవి సాధించిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు తెలిసిన విషయ-మేనని అన్నారు. నీ కుట్ర రాజకీయాల తో నీకంటే చిన్న వాడ్కైన రేవంత్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతున్న తీరును ఓర్వలేక నువు చేసిన కుట్రలు ఎక్కడా ఫలించక నేడు ఆదే కుట్ర రాజకీయాలు ప్రజలకు తెలిసి నిన్ను ప్రజాక్షేత్రంలో లేకుండా చేశారని యాకాంతం అన్నారు. బీసీలపై ప్రేమ ఒలకబోస్తున్న దయాకర్ రావు ఏనాడ్కైనా రోడ్డుపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని పోరాడిన సంధర్భా లు ఉన్నాయా..? అని యాకాంతం ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న బీసీల కోసం వారికి న్యాయంగా దక్కాల్సిన రాజకీయ. ఉద్యోగ, విద్యపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై అవాకులు చెవాకులు పెలితే రానున్న రోజులు నిన్ను , నీ పార్టీని నామరూపాలు లేకుండా బీసీ సమాజం చేస్తుందనే విషయాన్ని మరిచి మాట్లాడితే తగిన పరిణామాలు తప్పవని అన్నారు. బీసీల రిజర్వేషన్ల గురించి ముందు బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏమిటో మీ అధిష్టానం దగ్గర తేల్చుకుని ప్రజల ముందు మాట్లాడితే బాగుంటుందని అంతేగాని అవకాశం వచ్చిందని కేవలం రాజకీయ విమర్శల కోసం బీసీల అంశాన్ని ముందు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీపై పనికిరాని వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఏనాటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. బీసీల రిజర్వేషన్లపై దొంగ ఏడుపు నటిస్తున్న బీజేపీ , బీఆర్ఎస్‌ల కుట్రలు ప్రజలు ఇప్పటికే గుర్తించారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి రెండు పార్టీలను రాష్ట్రంలో భూస్థాపితం చేయడం ఖాయమని కుల్ల యాకాంతం తెలిపారు.

# 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ డ్రామా

జఫర్గడ్ ప్రతినిధి,అక్టోబర్ 10, (తరంగాలు ): శుక్రవారం రోజున మండల కేంద్ర ంలో విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. బి ఆర్ యస్ గ్రామశాఖ అధ్యక్షులు సింగరపు శ్రీధర్ అధ్యక్షతన భారత రాష్ట్ర సమితి బి సి మండల కో ఆర్డినేటర్ కోత్వాల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లాగానే 42%రిజర్వేషన్ ఇది డ్రామా అని అన్నారు. 55ఏళ్ళ పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏనడైనా బీసీల కోసం పని చేసిందా అన్నారు. బీసీ లపై చిత్త చూద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ జాతీయ నేతలతో డిల్లీ వేదిక గా కోట్లడాలని డిమాండ్ చేశారు. కలిసి వచ్చేందుకు మా పార్టీ ఎప్పుడు సిద్ధం గా ఉంది. స్థానిక ఎన్నికలలో లబ్దిపొందెందుకు చేసిన కుట్రలు విఫలం అయ్యాయని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కోఆప్షన్ ఎండి నజీర్, మాజీ నెంబర్ రమేష్, యూత్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు సంతోష్, పరశురాములు టిఆర్ఎస్ మండల నాయకులు ఎస్సీ సెల్ రాజు, కోట కృష్ణ బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిధిగా రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 10, తరంగాలు : నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట పట్టణానికి చెందిన సోదరులు అంకాల నవీన్,ప్రవీణ్ ఏర్పాటు చేసిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బి. జె. వై. ఎం. జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బి. జె. వై. ఎం. నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, బి. జె. వై. ఎం. జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్,జూలూరి మనీష్, బి. జె. వై. ఎం. జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

చెన్నారావుపేట, అక్టోబర్ 10, తరంగాలు : నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు తోగరు చెన్నారెడ్డి సహకారంతో ఇటీవల జల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త దొడ్డ రాజ్యాలు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు వంగపండ్ల చిన్నరాజు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులు తుమ్మటి సుభాష్ వారి కుటుంబాన్ని పరామర్శించి దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు తోగరు చెన్నారెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద శంకర్, ఆకుల మహేష్, పిల్లల వీరన్న, నల్లకుంట్ల శ్రీను, దేశెట్టి రాజు, గరిగే రామ్మూర్తి, నల్లకుంట్ల వెంకన్న, నల్లగుంట్ల మల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కును అందజేసిన వరంగల్ సీపీ



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10,తరంగాలు : రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హతీరామ్ గత సంవత్సరం మే నెల 10వ తారీకున జరిగిన రోడ్డు ప్రమాదం కానిస్టేబుల్ హతీరామ్ మరణించాడు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.

# గూడూరు మండల మాజీ జెడ్పిటిసి ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్



తరంగాలు అక్టోబర్ 10 చెన్నారావుపేట గూడూరు గ్రామ మాజీ జెడ్పిటిసిని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు.. శుక్రవారం గూడూరు మండలం మదన పురం గ్రామానికి చెందిన లాయర్ మాజీ జెడ్పిటిసి కోడిదలా సంజీవ తండ్రి కోడిదలా రాములు మ-రణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాజీ సర్పంచ్ సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ మాజీ వార్డు సభ్యులు మేడి సంతోష్ హంస వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మత ప్రచారం చేస్తున్న పుస్కోస్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## - భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ డిమాండ్

వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 10, తరంగాలు : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో మత ప్రచారం చేస్తున్న పుస్కోస్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని పుస్కోస్ ప్రైవేటు పాఠశాల నిబంధన విరుద్ధంగా పాఠశాలలో మత బోధనలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తుంది. విద్యార్థులకు చర్చి ఫాదర్ తో మత ప్రార్థన చేయించడం నిబంధనలకు విరుద్ధం. ఇలాంటి సంఘటనలకు కారణమైన ఈ పాఠశాల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్ల అజయ్, నగర కార్యదర్శి వినయ్,జస్వంత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.







# పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించిన రాణా



తరంగాలు అక్టోబర్ 10 నల్లబెల్లి : నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు ఇంగోలి రాజమల్లు అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకుని రాజమల్లు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. వారివెంట బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు , మండల కార్యదర్శి మర్రి నాగరాజు గారు,ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి గౌడ్ గారు,యువ మోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ ,నందిగామ గ్రామ బూత్ అధ్యక్షులు చెట్టుపెల్లి విజేందర్ ,నందిగామ పార్టీ నాయకులు జంగిలి వెంకటరాజం పద్మ ,గుగులోతుబిక్షపతి. ,మెడిపెల్లి. రమేష్ ,భూక్యాప్రభాకర్ ,చెన్నయ్య , కుమారస్వామి రవి ,తల్ నాయక్ , పైడి తదితరులు పాల్గొన్నారు.

# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'కాంతార చాప్టర్ 1'...

## 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లోకి..!




కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన 'కాంతార: చాప్టర్ 1' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, విడుదలైన తొలి రోజు నుంచే వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తాజాగా ఈ సినిమా మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. విడుదలైన కేవలం 9 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 509 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిందని చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది. దసరా పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, అంచనాలకు మించి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. సినిమా విజయాన్ని పురస్కరించుకుని, చిత్ర యూనిట్ ఈ భారీ వసూళ్ల వివరాలతో కూడిన ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. 'కాంతార' మొదటి భాగానికి ముందు జరిగిన కథాంశంతో తెరకెక్కిన ఈ ప్రీక్వెల్, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మరోవైపు, ఈ వారాంతంలో బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల సందడి ఏమీ లేదు. దీంతో 'కాంతార: చాప్టర్ 1' చిత్రానికి థియేటర్లలో అడ్డే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో సినిమా కలెక్షన్లు మరింత పెరిగి, రానున్న రోజుల్లో ఇంకెన్నో కొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# రాజమౌళికి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్ బాబు

తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈరోజు తన 52వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనకు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. స్టార్ హీరో మహేశ్ బాబు కూడా ఆయన బర్త్ డే విషెస్ తెలిపారు. రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మహేష్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) లో ఓ ప్రత్యేకమైన పోస్ట్ చేశారు. "ఒకే ఒక్కడు ఎస్.ఎస్. రాజమౌళి గారికి జన్మదిన శుభాకాంక్షలు! మీకు భవిష్యత్తులో అన్నీ ఉత్తమంగానే జరగాలని ఆశిస్తున్నాను. అద్భుతమైన పుట్టినరోజు జరుపుకోండి సర్" అంటూ మహేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్‌లో %ఎస్ఎస్ఎమ్‌బీ%29 అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ భారీ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహేశ్ చేసిన పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదే సందర్భంలో చిత్రబృందం అభిమానులకు ఓ తీపి కబురు అందించింది. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను వచ్చే నెలలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ అప్డేట్‌తో మహేశ్, రాజమౌళి అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రపంచస్థాయి అడ్వెంచర్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా, ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# జక్కన్న పుట్టినరోజు కానుక..

## 'బాహుబలి' మేకింగ్ వీడియోతో చిత్రబృందం సర్ప్రైజ్!




తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు 'బాహుబలి' చిత్రబృందం ఒక ప్రత్యేకమైన కానుకను అందించింది. సినిమా చిత్రీకరణ నాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తూ ఒక మేకింగ్ వీడియోను విడుదల చేసి శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'బాహుబలి' లాంటి ఒక అద్భుతాన్ని తెరకెక్కించడానికి రాజమౌళి పడిన కష్టం, ఆయన దార్శనికత ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా, సినిమాలో కీలకమైన బిజ్జలదేవ పాత్రను తీర్చిదిద్దిన విధానాన్ని చూపించిన సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒక ప్రపంచ స్థాయి సినిమాను రూపొందించడం లో జక్కన్న చూపిన అంకితభావాన్ని ఈ వీడియో కళ్లకు కట్టినట్టు చూపించింది. ఇటీవలే ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, మేకర్స్ దీనిని మళ్లీ థియేటర్లలోకి తీసుకు రావాలని నిర్ణయించారు. ఈసారి 'బాహుబలి' రెండు భాగాలను కలిపి ఒకే సినిమాగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో రాజమౌళి పుట్టినరోజున విడుదల చేసిన ఈ మేకింగ్ వీడియో, సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. భారతీయ సినిమా చరిత్రలోనే ఒక సంచలనంగా నిలిచిన 'బాహుబలి', ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఆల్ టైమ్ రికార్డులలో ఒకటిగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో రాజమౌళి పేరు అంతర్జాతీయ స్థాయిలో మారుమోగిపోయింది. ఇప్పుడు ఈ మేకింగ్ వీడియో పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, రీ రిలీజ్‌కు అద్భుతమైన ప్రచారంగా మారింది.

# హీరోలకు ఒక రూల్, మాకో రూలా?...

## పనివేళలపై దీపికా పదుకొణే సంచలన వ్యాఖ్యలు!


బాలీవుడ్ అగ్ర నటి దీపికా పదుకొణే ఇటీవల ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్టులైన 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ 2' నుంచి వైదొలగడంపై జరుగుతున్న చర్చకు తనదైన శైలిలో పరోక్షంగా సమాధానమిచ్చారు. చిత్ర పరిశ్రమలోని పనివేళలపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తనకు ఇబ్బందిగా అనిపించిన ఏ ప్రాజెక్టునూ అంగీకరించనని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... "భారతీయ చిత్ర పరిశ్రమలో చాలా మంది హీరోలు కొన్ని సంవత్సరాలుగా రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తున్నారు. ఇది ఎవరికీ తెలియని రహస్యం కాదు. వారు సోమవారం నుంచి శుక్రవారం వరకు పనిచేసి, వారాంతాల్లో పూర్తిగా సొంత పనులకు సమయం కేటాయిస్తారు. కానీ, ఈ విషయం ఎప్పుడూ పెద్ద వార్త అవ్వలేదు" అని ఆమె వివరించారు. ప్రభాస్ చిత్రాల గురించి నేరుగా ప్రస్తావించకపోయినా, పని గంటల విషయంలోనే తాను ఆ ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నట్లు ఆమె మాటలు సూచిస్తున్నాయి. "న్యాయం కోసం పోరాడినప్పుడు ఇబ్బందులు ఎదుర్కొన్నారా?" అన్న ప్రశ్నకు ఆమె స్పందిస్తూ, "ఇలాంటివి నాకు కొత్తేమీ కాదు. నా పోరాటాలు చాలా వరకు నిశ్శబ్దంగానే సాగుతాయి. గౌరవంగా ఉండాలంటే మౌనంగా పోరాడటం నేర్చుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు. రెమ్యునరేషన్ కారణంగానే సినిమాల నుంచి వైదొలగారంటూ వచ్చిన వార్తలపై మాత్రం ఆమె స్పందించలేదు. ప్రస్తుతం దీపికా పదుకొణే తన తదుపరి ప్రాజెక్టులపై దృష్టి సారించారు. షారుక్ ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న ఓ చిత్రంతో పాటు, స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కలయికలో రానున్న పాన్-ఇండియా సినిమాలోనూ ఆమె నటిస్తున్నారు. ఈ భారీ చిత్రాలతో ఆమె కెరీర్ మరింత ముందుకు సాగడం ఖాయంగా కనిపిస్తోంది.



# వయసు, దుస్తుల గురించి ప్రశ్న..

## – మంచు లక్ష్మికి క్షమాపణలు చెప్పిన జర్నలిస్టు

ప్రముఖ నటి మంచు లక్ష్మికి ఒక తెలుగు జర్నలిస్టు క్షమాపణలు తెలిపారు. ఒక ఇంటర్వ్యూలో ఆమె గౌరవానికి భంగం కలిగించేలా ప్రశ్న అడిగినట్లు ఆరోపణలు రావడంతో ఆయన తన తప్పును అంగీకరించారు. ఆయన అటువంటి ప్రశ్న వేయడంపై మంచు లక్ష్మి ఫిల్మ్ ఛాంబర్‌లో ఫిర్యాదు చేశారు. చివరకు ఆ జర్నలిస్టు క్షమాపణలు తెలుపుతూ ఒక వీడియోను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ, తాను చేసిన ఇంటర్వ్యూలో ఆమెకు బాధ కలిగించేలా తాను ప్రశ్నించినట్లు యూనియన్ ద్వారా తనకు తెలిసిందని అన్నారు. తాను ఆ ప్రశ్న ఎందుకు వేశాననే అంశంపై తాను చర్చించదలుచుకోలేదని పేర్కొన్నారు. ఎవరినీ బాధపెట్టడం తనకు ఇష్టం లేదని, మంచు లక్ష్మి మనస్తాపం చెందారని తెలిసి బేషరతుగా క్షమాపణలు చెబుతున్నానని తెలిపారు. ఈ వివాదం ఇంతటితో ముగిసినట్లేనని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆ జర్నలిస్ట్ మంచు లక్ష్మి వయసు, ఆమె ధరించే దుస్తుల గురించి ఒక ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్న తనను తీవ్రంగా బాధించిందని, వ్యక్తిగత హుందాతనాన్ని దెబ్బతీసేలా ఉందని ఆమె ఫిల్మ్ ఛాంబర్‌లో ఫిర్యాదు చేశారు. ఇది జర్నలిజం కాదని, కేవలం ప్రాచుర్యం పొందడం కోసం, వీడియో వైరల్ కావడం కోసమే ఇలాంటి ప్రశ్నలు అడుగుతున్నారని ఆమె ఆరోపించారు.



# MRCB® చందానగర్ వారి

NON-VEG SUPER MARKET

TAKE AWAY - EAT AWAY

13th ANNIVERSARY CELEBRATIONS

ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు కుటుంబ సభ్యులకు

## 13 వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు

### RAW ITEMS

1. QUAILS (4+1) FREE

### BIRYANI ITEMS

1. Chicken Biryani Mini (Rs. 10/- Cool Drinks Free)
2. Chicken Biryani Single (Rs. 20/- Cool Drinks Free)
3. Chicken Biryani Spl. (Rs. 30/- Cool Drinks Free)
4. Chicken Biryani Family Pack (Rs. 40/- Cool Drinks Free)
5. Chicken Biryani Jumbo Pack (Rs. 50/- Cool Drinks Free)

★SPECIAL★ ★OFFERS★



BUY BIRYANI GET 1 COOL DRINK FREE

### COOKED ITEMS

1. QUAILS (4+1) FREE
2. LEG JOINTS (4+1) FREE
3. LEGS (4+1) FREE
4. CHICKEN LOLLIPOP (4+1) FREE
5. ANY NON-VEG CURRY (Buy 1 Kg + Get 4 Chapathi Free)

మావద్ద: ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ కూడా లభించును.

MUTTON, NATUKODI, FISH, PRAWNS ANY BIRYANI GET 1 COOL DRINK FREE

Note: Offer Validity From 10-10-2025 to 17-10-2025

**Beside Lingampally Bus Stop Main Road, CHANDANAGAR, Hyd-50.**

**For More Details Contact : 9697979745**

**T.S. RAO - 8686864445 | M.M. RAO - 8341954828**


Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**